31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

శనివారం 20 జూన్ 2026 పేజీలు : 8

## ప్రజా ప్రభుత్వంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు

◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**చురకలు విలేకరి,గొల్లపల్లి,జూన్ 19 :** ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గోవిందుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని మంత్రి దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల స్వంతింటి కల నెరవేర్చడానికి కృషి



చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.

### ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను

## విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి







**-కలెక్టర్ కుమార్ దీపక్**

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 19 :** విద్యావ్యవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు అందిస్తున్న అవకాశాలను విద్యా ర్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ తో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వం విద్యాసంస్థల అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు తరగతి గదులు ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైనందున జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాల లలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను అందించడం అందిస్తున్నట్లు చెప్పారు. జి ల్లాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో అదనపు తరగతి గదులు, భోజనశాలల నిర్మాణ పనులను చేపట్టి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించ డం జరుగుతుందని, విద్యాలయాలలో అధిక మొత్తంలో అడ్మిషన్లు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగు తుందని తెలి పారు. రూ 200 కోట్ల రూపాయల అం చనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టడం జరి గిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా విద్యాశాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని ఆదేశించారు.

నాణ్యమైన విద్య -2లో

### చదువులో వెనకబడిన

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 19 : చదువులో వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్ను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి పదవ తరగతి లో విద్యార్థులతో కూర్చొని ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు మొత్తం విద్యార్థుల సంఖ్యలో శుక్రవారం హాజరు అడిగి తెలుసుకొని, 100శాతం హాజరు పైన దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మధు, తహసీల్దార్ రామ్మోహన్, మండల విద్యాధికారి చంద్రకళ, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్యాగాలకు కేరాఫ్ రాహుల్ గాంధీ కుటుంబం

◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 19 :** దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగామంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయి మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర నిర్వహించారన్నారు .దేశంకోసం రాహుల్ గాంధీ కుటుంబం ప్రాణత్యాగాలు చేశారన్నారు. దేశానికి ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చిన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి పదవి చేపట్టకుండా ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్‌ను ప్రధాని చేసారన్నారు. ప్రధానమంత్రి మోడీ పేదలకు అన్నం పెట్టే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా దేశఐక్యత కోసం రాహుల్ గాంధీ పని చేస్తున్నారని 2029లో రాహుల్ గాంధీని ప్రధాని మంత్రిగా చూడాలని ఇందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, అప్పం తిరుపతి, సింహారాజు ప్రసాద్, సిపతి సత్యనారాయణ, నెరేళ్ల సర్పంచ్, బలాగౌడ్, షౌకత్, రఫీ, సుముక్, ప్రభాకర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

### నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై

## కరీంనగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక నిఘా

◆ ఒకేరోజు 80 వాహనాలు సీజ్

◆రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండా రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు : ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి హెచ్చరిక



**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ , జూన్ 19 :** కరీంనగర్: నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్న 80 వాహనాలను ట్రాఫిక్ పోలీసులు శనివారం ఒకేరోజు సీజ్ చేశారు. ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి నేతృత్వంలో, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య తమ సిబ్బందితో కలిసి నగరంలోని పలు ప్రధాన చౌరస్తాల్లో ఈ అకస్మిక తనిఖీలు నిర్వహించారు. నంబర్ ప్లేట్లు పూర్తిగా లేనివి, నంబర్లు స్పష్టంగా కనిపించకుండా ఉన్న ద్విచక్ర వాహనాలు మరియు ఇతర వాహనాలను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నారు.

**నేరస్థులకు వరంగా నంబర్ ప్లేట్లు లేని వాహనాలు:** ఏసీపీ యాదగిరిస్వామి ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి మాట్లాడుతూ.. మోటార్ 2లో

## టిఆర్ఎస్ పార్టీ ప్లేక్సినీ దగ్ధం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**-ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డికి ఫిర్యాదు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 19 :** టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితక్క గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిఆర్ఎస్ జెండా పండుగలో బాగంగా జెండా ఆవిష్కరణకు పబ్లిక్ మీటింగ్‌కు వచ్చిన సందర్భంగా రాష్ట్ర జిల్లా మండల నాయకుల ఫోటోలతో పేర్లతో కూడిన ఫ్లెక్సీని గురువారం సాయంకాలం కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్‌లలో చెట్టుకు గురువారం ఉదయం ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి ఫ్లెక్సీని ఎల్లారెడ్డిపేటకు చెందిన అంగూరి ప్రబాకర్ హాబీబ్‌లు చింపి అనంతరం కాల్చి వేశారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎల్లారెడ్డిపేట మండల టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కదిరే భాస్కర్ గౌడ్ ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు,విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై రాహుల్ రెడ్డి చెప్పినట్టు భాస్కర్ తెలిపారు.

## ఆధ్యాత్మిక చిత్రాలకు అనువైన ప్రదేశం జగిత్యాల



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 19 :** ఆధ్యాత్మిక చిత్రాలకు చక్కనైన ప్రదేశం జగిత్యాల జిల్లా అని, ఇక్కడి పుణ్యక్షేత్రంలు వైభవంగా ఉండి ఆధ్యాత్మిక చిత్రాలకు అనువుగా ఉన్నాయని ప్రముఖ సినీ గేయ, కథా రచయిత, అన్నమయ్య, శ్రీ రామదాసు, పాండురంగ చిత్రాల ఫేం జె.కె.భారవి అన్నారు. శుక్రవారం ఇక్కడి పుణ్యక్షేత్రాల దర్శనార్థం విచ్చేసిన జె. కె. భారవి కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజును కలిశారు. ఈ సందర్భంగా జె. కె. భారవిని గుండేటి రాజు శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి వెంట ప్రముఖ దర్శకుడు ఓం సాయి ప్రకాష్, సంగీత దర్శకుడు కె. లక్ష్మణ్ సాయి, అసిస్టెంట్ డైరెక్టర్ బిక్షు, శ్రీనాథ్, క్రాంతి ఉన్నారు.

## సర్పంచ్ పిల్లలు ...సర్కారు బడికి...!



**చురకలు విలేకరి, రాయికల్, జూన్19 :** గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు గ్రామ సర్పంచ్ తన పిల్లలను మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో తన పిల్లలకు అడ్మిషన్ తీసుకొని ఆదర్శంగా నిలిచారు.రాయికల్ మండలం కుర్మపల్లి గ్రామ యం.పి.పి.యస్ పాఠశాలలో గ్రామ సర్పంచ్ మ్యాకల మల్లేశం ఇద్దరు పిల్లలు,ఉప సర్పంచ్ పుల్ల లత-మల్లేష్ వాళ్ల ఇద్దరు పిల్లలు శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొందారు. గ్రామంలోని 5 సంవత్సరాలు నిండిన బడిఇడు పిల్లలందరు బడిలో చేరాలని ప్రోత్సహించారు.నూతనంగా 15 మంది విద్యార్థులు అడ్మిషన్స్ తీసుకొనుటకు గ్రామ సర్పంచ్ మ్యాకల మల్లేశం,ఉప సర్పంచ్ పుల్ల లత-మల్లేష్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దయ్యాల కొమురవ్వ లు విద్యార్థుల తల్లిదండ్రులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎలిగట్టటి రాజకిశోర్,ఉపాధ్యాయురాలు వొడ్నల ప్రియాంక,దయ్యాల మంజుల,పుల్ల మానస,పుల్ల తిరుమల,పుల్ల గంగరాజు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 19 :** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తోంది అని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 56 వ డివిజన్ కార్పొరేటర్ కొమ్ము స్వప్న వేణు అన్నారు. అంగన్వాడి కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జరిగిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ పరిధిలోని స్థానిక 56వ డివిజన్ అంగన్వాడి కేంద్రంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సందర్భంగా 56 వ డివిజన్ కార్పొరేటర్ కొమ్ము స్వప్న చేతులమీదుగా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లు అందజేయడం



జరిగింది.. పలువురు విద్యార్థులకు అక్షర అభ్యాసం చేయించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి డివిజన్ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కొమ్ము స్వప్న వేణు మాట్లాడుతూ..తెలంగాణ ఉప ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ విద్యార్థుల ఎదుగుదలకు పౌష్టిక అల్పాహారం మరియు మధ్యాహ్న భోజనం అంద జేస్తూ ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా మంచి విద్యను అందిస్తూ విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి డివిజన్ ప్రజల పక్షాన ప్రత్యేకకు ధన్య వాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ కొమ్ము స్వప్న వేణు తో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రోజు శ్యామ్ పాటు ఆర్.పి.అంగన్వాడి టీచర్ ఆయాలు,అంగన్వాడి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమానికి సహకరించినటు వంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిర్మల్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్,19 :** ఈరోజు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్మల్ పట్టణంలోని కూచాడి.శ్రీహరిరావు క్యాంప్ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకులు కేక్ కట్ చేసి,రాహుల్ గాంధీకి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి మరింత ఫలించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజర్ ఉద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల రవి, జిల్లా సెక్రటరీ జీషాన్, సీనియర్ నాయకులు అయ్యన్నగారి పోశెట్టి, అధికార ప్రతినిధి కొట్టే.శేఖర్, రాష్ట్ర కార్యదర్శి మొయినుద్దీన్, కౌన్సిలర్ రఫీ, దేవరకోట దేవస్థానం చైర్మన్ అమెడ శ్రీనివాస్, డైరెక్టర్లు ముడారపు గంగాధర్, కోటగిరి.శ్రీధర్, నాంపల్లి.



రాజేందర్, పూదరి శివ, పోతిరెడ్డి, చిన్నయ్య, సిద్ధిలకుంట పెద్ద నర్సారెడ్డి, చిన్న నర్సారెడ్డి, వికాస్ రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను...

**మొదటి పేజీ తరవాయి....**
అందించడంలో మంచిర్యాల జిల్లా 3వ స్థానంలో ఉందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న అవ కాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం విద్యారంగంతో పాటు వైద్య రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, మాతా శిశు ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

## జగ్గయ్య పల్లెలో ఘనంగా పోచమ్మ బోనాలు

**జమ్మికుంట, జూన్ 19 (చురకలు):** గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఊర్లను కాపాడే అమ్మవార్లు ప్రజలకు ఇష్టమైన కోరికలు తీర్చాలని కోరుకుంటున్నట్లు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి గ్రామంలో గ్రామ దేవతలైన శ్రీ మహాలక్ష్మి,భూ లక్ష్మీ,నాభి శిల (బొడ్రాయి),పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం పోచమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జగ్గయ్యపల్లి గ్రామంలో ఇటీవల సీసీ రోడ్ నిర్మాణా నికి కృషి చేసిన ప్రణవ్ బాబుకు జగ్గయ్య పల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం,



గ్రామ ప్రజలు శాలువాతో సత్కరిం చారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని,ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్ పై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉత్సవ కమిటీ,పాలకవర్గం,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కరీంనగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక నిఘా



**మొదటి పేజీ తరువాయి...**
వాహనాల చట్టం ప్రకారం ప్రతి వాహనానికి స్పష్టమైన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ ఉండటం తప్పనిసరని స్పష్టం చేశారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలను ఉపయోగించి కొందరు చట్టవ్యతిరేక పనులకు,రోడ్డు ప్రమాదాల కు పాల్పడి తప్పించుకునే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి వాహనాల వల్ల నేరస్థులను గుర్తించడం కష్టతరంగా మారుతుందని, అందుకే వీటిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు ఆయన తెలిపారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:**

వాహనదారులు తమ వాహనాలకు హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్లను మాత్రమే అమర్చుకోవాలి.నంబర్ ప్లేట్లపై ఎలాంటి పిచ్చి రాతలు, నంబర్లు సరిగ్గా కనిపించకుండా ట్యాంపరింగ్ చేయడం చట్టరీత్యా నేరం.తనిఖీల్లో పట్టుబడిన 80 వాహనాల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు, సరైన పత్రాలు సమర్పించి, నంబర్ ప్లేట్ బిగించిన తర్వాతే వాహనాలను వదిలిపెడతామని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్యలతో పాటు పలువురు ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. వాహనదారులు పోలీసులకు సహకరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అధికారులు కోరారు.

# ఫర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు యూరియా పొందాలి

**-ఇబ్రహింపట్నం వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (19) :** ఫర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు యురియా పొందాలని జగిత్యాల ఇబ్రహింపట్నం వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్‌కుమార్ అన్నారు.ఈసందర్భంగా ఏఓ శుక్ర వారం యురియా నిల్వలను పరిశీలించి మాట్లాడుతూ మండలంలో యూరియా బుకింగ్ యాప్ విజయవంతంగా అమలవుతూ రైతులకు సులభమైన, పారదర్శకమైన యూరియా పంపిణీ వ్యవస్థను అందిస్తోంది. రైతులు ఇంటి నుంచే లేదా వ్యవసాయ శాఖ సిబ్బంది, డీలర్లు, సహకార సంఘాల సిబ్బంది సహాయంతో యాప్‌లో యూరియాను బుక్ చేసుకుని,తమకు కేటాయించిన బుకింగ్ నంబర్ ద్వారా ఎంపిక చేసుకున్న డీలర్ కేంద్రంలో యూరియాను పొందుతున్నారు.మండలంలో ఇప్పటివరకు ఇప్పటివరకు 1,832 మంది రైతులు యాప్ ద్వారా 1,834 బుకింగ్‌లు చేసి5,722 యూరియా సంచులు బుక్ చేసుకున్నారు.వీటిలో 4,050 సంచులు ఇప్పటికే రైతులకు పంపిణీ చేయబడ్డాయి.ప్రస్తుతం మండలంలో 7,808 యూరియా సంచులు అందుబాటులో ఉండగా, రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా కొనసాగుతోంది. యాప్ ద్వారా యూరియా పంపిణీ సజావుగా సాగుతుండటంతో రైతుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. యూరియా అవసర మున్న రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ కోరారు.

# డ్రైయిన్ క్లీనింగ్ పనులు చేపట్టిన మాజీ కౌన్సిలర్ ఎం.ఏ. నయీమ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్,19 :** కోరుట్ల పట్టణంలోని 32వ వార్డులో డ్రైయిన్ క్లీనింగ్ పనులను మాజీ 19వ వార్డు కౌన్సిలర్,కోరుట్ల టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.ఏ.నయీమ్ పర్యవేక్షించారు.ప్రజాసేవకు పదవులు అడ్డంకి కాదని నిరూపిస్తూ ప్రస్తుతం ఎలాంటి ఎన్నికైన హోదాలో లేకపోయినా 19వ మరియు 32వ వార్డుల్లో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి అమలుకు కృషి చేస్తున్నారు.ముఖ్యంగా పరిశుభ్రత డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు .వార్డుల అభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తూ ప్రజల నమ్మకాన్ని పొందుతున్నారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఎలాంటి అధికారిక పదవి లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తూ ప్రతి అడుగులో ప్రజలకు అండగా నిలుస్తున్న ఎం.ఏ. నయీమ్ సేవాభావాన్ని అభినందించారు.ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ సేవలను కొనసాగిస్తున్న ఆయన నిజమైన ప్రజా నాయకుడిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

# పైడిమడుగు ప్రాథమిక పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ



**చురకలు ప్రతినిధి కోరుట్ల,జూన్ 19 :** కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్త విద్యా సంవత్సరానికి అవసరమైన విద్యా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమేష్, ఉప సర్పంచ్ సుజాత శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యనే భవిష్యత్తుకు బలమైన పునాదిగా భావించి ముందుకు సాగాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆశారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూడా పాల్గొని విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. కొత్త పుస్తకాలు, నోట్‌బుక్స్ అందుకోవడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వం అందిస్తున్న విద్యా సామగ్రి వారి విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# కొడుకు కర్కషత్వంపై తండ్రి ఫిర్యాదు



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 19 :** కన్న తండ్రిని, అనారోగ్యం తో పక్షవాతం తో భాద పడుతున్న తల్లిని పోషించాల్సిన కొడుకు, కోడలు తమనే ప్రతి రోజు డబ్బులు ఇవ్వాలని కొట్టు తూ తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నాడని బుగ్గారం మండలం యశ్వంతరావు పేట గ్రామానికి చెందిన కోమల్ల కాంతయ్య (71)అనే వృద్ధుడు సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్‌ను ఆశ్రయించాడు. ఈ వృద్ధతండ్రి కొడుక్కు ఫోన్ చేసినా స్పందించక పోవడం తో ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అనంతరం ఆ వృద్ధ తండ్రి సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో విలేకరులకు తన గోడు వినిపించాడు. తన ఏకయిక కుమారుడు విలాస్ తో ప్రాణ భయం ఉందని,కొడుకు, కోడలు వేరే ఇంటిలో నివసిస్తు తమను పోషించక పోగా,తల్లి దండ్రులమైన మేము రేకుల షెడ్డులో ఉంటున్నామని, తల్లి పక్ష వాతంతో భాద పడుతుంటే వైద్యం చేయించాల్సిన కొడుకు తాము వైద్యం కోసం కూడ బెట్టుకున్న డబ్బులు సైతం గుంజుకు పోయిండని, అంతే కాక కాయకష్టంతో బతుకుతున్న తమను ఇంకా డబ్బులు ఇవ్వాలని కొడుకు తో పాటు కోడలు పెడుతున్న వేదింపుల నుంచి కాపాడాలని, వారి నుంచి పోషణ, వైద్య ఖర్చులతో పాటు గుంజుకున్న తమ డబ్బులను ఇప్పించాలని ఆర్డీ వో, పోలీస్ అధికారులను కోరారు. వృద్దుడి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, వృద్దుల చట్టం కాన్సిలియేషన్ అధికారులు పి. సి. హన్మంత్ రెడ్డి, వెల్ముల ప్రకాష్ రావు, ప్రతినిధులు విశ్వనాథం, ఎం. డి. యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్,19 :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 56వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొమిరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అలాగే గతంలో కాంగ్రెస్ పాలనలో అమలైన పేదల సంక్షేమ పథకాలు, సామాజిక సంస్కరణలను గుర్తుచేస్తూ ఆయన సేవలను కొనియాడారు.దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాబోయే కాలంలో రాహుల్ గాంధీ భారత ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,మేడిపల్లి గ్రామపంచాయతీ సభ్యుడు బద్దం రాజారెడ్డి,ఎలుగందుల రాములు గుప్తా,జిల్లా రైతు నాయకుడు పుదుకరపు గంగారెడ్డి, 12వ వార్డు మైనార్టీ నాయకుడు జవీద్,రిటైర్డ్ ఎంపీడీవో ఇల్లెందుల సుభాష్, రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి కుందేళ్ల మురళి,22వ వార్డు యూత్ ఇన్‌చార్జ్ పిట్టల కుమార్, కాంగ్రెస్ నాయకుడు కల్లెం నరేష్,ప్రముఖ వ్యాపారవేత్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## విద్యుత్ అంతరానికి వినియోగదారులు సహకరించాలి

**-ఇబ్రహింపట్నం విద్యుత్ శాఖ ఎఈ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (19) :** విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎఈ సతీష్ శుక్రవారం అన్నారు. ఈసందర్భంగా ఎఈ మాట్లాడుతూ ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని 33 కెవి సబ్‌స్టేషన్ లో ముదవ శనివారం మరమ్మతుల దృశ్య ఉదయం 09:00 గంటల నుండి మధ్యహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయటం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఎఈ పేర్కొన్నారు.

## తిమ్మాయిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల రీ-వెరిఫికేషన్ కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కోరుట్ల,జూన్,19 :** కోరుట్ల మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు –గుడిసెల రహిత తెలంగాణ పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో గుడిసెల సర్వే రీ-వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గ్రామంలో గుర్తించిన గుడిసెల వివరాలను పరిశీలిస్తూ అర్హులైన లబ్ధిదారులకు పథకం ప్రయోజనాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లపు సుమలత, పంచాయతీ కార్యదర్శి ప్రియాంకతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గుడిసెల రహిత తెలంగాణ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి అర్హ కుటుంబానికి పక్కా ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.రీ-వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి అర్హులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 19 :** ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన నిర్మాణ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అదనపు గదులు,మూత్రశాల నిర్మాణ పనులు,అంగన్వాడీ కేంద్రం,మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.గంగిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో చేపట్టిన మూత్రశాల నిర్మాణాన్ని కొందరు కూల్చి వేస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు, మెనూ పరిశీలించి మూత్రశాలల పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో కొనసాగుతున్న వసతి గృహ అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వంటశాలలో శుభ్రత నిబంధనలు పాటించాలని,విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు.అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు,విద్యుత్,విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులతో పాటు సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు,దుప్పట్లు పంపిణీ చేశారు.హాజీపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి సందర్శించి అదనపు గదులు, భోజనశాల పనులను పరిశీలించారు. వంటశాలలో విద్యార్థులకు ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని,నిత్యావసర సరుకులను క్రమ పద్ధతిలో నిల్వ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ పుష్పలతతో కలిసి కార్యాలయం రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది విధులపట్ల సమయపాలన పాటించాలని ,ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారితో మాట్లాడుతూ రైతులకు పంట మార్పిడి, భూసారం పెంపుదల,పంట సాగులో అవలంబించవలసిన మెలకువలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండలంలోని ముల్కల్ల లో గల ఇసుక రీచ్ ను సందర్శించి ఇసుక తరలింపు ప్రక్రియను పరిశీలించారు. మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఇసుకను బుక్ చేసుకున్న లబ్ధిదారులకు మాత్రమే ఇసుక తరలించాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లైతే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటిపిలేని ట్రాక్టర్ బయటకు వెళ్లకూడదని అధికారులను ఆదేశించారు.

# పినాకిల్ అప్పర్ ప్రైమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభోత్సవం

**-అడ్మిషన్ ఫీజు,స్కూల్ కిట్టు స్కూల్ యూనిఫామ్ నోట్ బుక్స్ ఉచితం**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 19 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని దుమాల రోడ్‌లోని గన్న మల్లారెడ్డి షాపింగ్ కాంప్లెక్స్‌లో శుక్రవారం పినాకిల్ అప్పర్ ప్రైమర్ ఇంగ్లీష్ మీడియంస్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ షేక్ సభేరాబేగం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి సర్పంచుల ఫోరం మండలం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య పాఠశాల నిర్వహకులు మొహమ్మద్ క్రైస్ లు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వహకులు మొహమ్మద్ క్రైస్ మాట్లాడుతూ మధ్యతరగతి తల్లిదండ్రుల కోసం బంపర్ ఆఫర్ ప్రకటించారు పాఠశాలలో నూతనంగా అడ్మిషన్ అయ్యే విద్యార్థులకు ఫ్రీఅడ్మిషన్‌తో పాటు నాణ్యమైన విద్యను అందిస్తామని భరోసా ఇస్తూ వారికి పాఠ్యపుస్తకాలు నోట్బుక్కులు బ్యాగులు యూనిఫామ్‌ను తల్లిదండ్రులకు ఉచితంగా ఇస్తామని హర్షధ్వనాలమధ్య ఆయన ప్రకటించారు మధ్యతరగతి కుటుంబాలకు డబ్బులు తడిసి మోపెడవుతున్న క్రమంలో పినాకిల్ అటువంటి వారి కోసం ఊరట నిచ్చే తమ నిర్ణయాన్ని ప్రకటించింది.ఈ సందర్భంగా ఏఎం సి చైర్మన్ షేక్ సబేరా బేగం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి,బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు వరద వెల్లి స్వామి గౌడ్ సీనియర్ జర్నలిస్టులు బండారి బాల్రెడ్డి బురక బాబ్జి ఒగ్గు బాలరాజు యాదవులు మాట్లాడుతూ పినాకిల్ అప్పర్ ప్రైమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చేర్పించినట్లు అయితే ఇంగ్లీష్ మీడియంలో మంచి పట్టు ప్రావీణ్యత ఉన్న మహమ్మద్ క్రైస్ ఉన్నత చదువులు చదివిన ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మీడియంలో బోధన అందిస్తారన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గతంలో రెండు పాఠశాలలను ఇంగ్లీష్ మీడియంలో స్థాపించి కొన్ని కారణాలతో ఇతరులకు అప్పగించి గల్ఫు వెళ్లి తిరిగి వచ్చి ప్రస్తుతం పినాకిల్ అప్పర్ ప్రైమర్ ఇంగ్లీష్ మీడియంను స్థాపించాడన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పించి సహకరిస్తే మహమ్మద్ క్రైసు ఇంగ్లీష్ మీడియంలో ప్రతిభావంతులుగా తీర్చి దిద్దుతారు అన్నారు.పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాయకులు నేవూరి శ్రీనివాస్ రెడ్డి చందనం మురళి గుండా బాల్రెడ్డి గుర్రాల రాజిరెడ్డి అఫ్జల్ రఫీక్ పాఠశాల టీచింగ్ స్టాఫ్‌తో పాటు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు వరదవెల్లి స్వామి గౌడ్,మాజీ ఉపసర్పంచ్ ఒగ్గు రజిత బాలరాజు యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రాల రాజిరెడ్డి, బండారి బాల్రెడ్డి,యమ గౌండ బాల్రెడ్డి, చందనం మురళి,జర్నలిస్టులు,తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయానికి భూమి పూజ

**చురకలు విలేఖరి వీణవంక జూన్ 19 :** వీణవంక మండలం రెడ్డిపల్లిలో అత్యంత వైభవంగా నూతన పోచమ్మ ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు,



మహిళలు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి భూమి పూజను ప్రారంభించారు.?గ్రామంలో ఎప్పటి నుంచో నూతన పోచమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించుకోవాలనే గ్రామస్థుల కల నేడు సాకారమైంది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 19 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రియతమ నేత, భావి భారత ప్రధాని లోక్ సభ ప్రతిపక్ష నాయకులు.రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మరియు కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారంలో అక్షరాభ్యాసం

**-గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం గురించి వివరణ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 19 :** ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అక్షర అభ్యాసం కార్యక్రమాన్ని సర్పంచ్ మామిళ్ళ కిషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వనిత సర్పంచ్ మామిండ్ల కిషన్, ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్,గ్రామపంచాయతీ సిబ్బంది వార్డు మెంబర్స్, అంగన్వాడి టీచర్ పద్మ,గర్భిణీలు బాలింతలు అంగన్వాడి విద్యార్థి విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహారం గురించి వివరించడం జరిగింది.అలాగే బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ విద్యార్థులను అంగన్వాడికి పంపించాలని గ్రామస్తులను కోరడం జరిగింది.వారు కూడా మన గ్రామంలో 95% విద్యార్థి, విద్యార్థినిలు ప్రభుత్వ పాఠశాలలో మరియు అంగన్వాడీలో చదువుతున్నట్లు చెప్పడం జరిగింది ఇది హర్షినియమైన అంశమైంది.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**చురకలు విలేఖరి వీణవంక జూన్ 19 :** వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి, పండ్లు స్వీట్స్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని అవుతారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడుఎక్కటి రఘుపాల్ రెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**-బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌కు స్వర్ణకారుల సంఘం సభ్యుల వినతి**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 19 :** స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం బెల్లంపల్లి పట్టణ స్వర్ణకార సంఘం నాయకులు సబ్ కలెక్టర్ మనోజ్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణరాష్ట్రం సాధనలో విశ్వబ్రాహ్మణ,స్వర్ణకారుల పాత్ర గణనీయమైనదని పేర్కొన్నారు. సాధించిన తెలంగాణలో స్వర్ణకారుల బతుకులు బాగుపడతాయని ఆశించామని,కానీ స్వర్ణకారుల పరిస్థితి ఆగమే గోచరంగా తయారైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులతో జువెలరీ షాపులను నెలకొల్పుతూ, మోసపూరిత ప్రకటనలు చేస్తూ స్వర్ణకారుల జీవితాలను దెబ్బ తీస్తున్నారని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలిని నియమించాలని వారు కోరారు. జీవో నెంబర్272ను సవరించి పటిష్టంగా అమలు చేసి స్వర్ణకారులను దొంగ బంగారం రికవరీల నుండి కాపాడాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకార వృత్తిదారులకు గీత,నేత కార్మికులకు ఇచ్చే విధంగా రూ 5వేల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. అనంతరం బెల్లంపల్లి తహసిల్దార్ కృష్ణకు కూడా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు దేవరకొండ మనోహర్ చారి, ప్రధాన కార్యదర్శి రంగు ఉపేంద్ర చారి,కోశాధికారి గడ్డం శ్రీనివాస చారి,గౌరవాధ్యక్షులు సజ్జనపు బ్రహ్మం,జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ చంద్రశేఖర్,సహకార్య దర్శి పాంచాలపు శ్రీనివాస్ తో పాటు పలువురు స్వర్ణకార సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతో మానవాళికి రక్ష

**-హైదరాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్**
**-చెల్పూరులోని పి ఎం శ్రీ పాఠశాలలో బడిబాట కార్యక్రమం**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 19 :** పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యం అవుతుందని,నేటి విద్యార్థులే రేపటి పర్యావరణ పరిరక్షకులని హుజురాబాద్ మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండలంలోని చెల్పూరు గ్రామంలోని పీఎం శ్రీ పాఠశాలలో మనబడి కార్యక్రమంలో ఎంఈఓ పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడవులు నరికి వేయడం వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి వర్షపాతం తగ్గి పశు పక్షాదులు ఇబ్బందులు పడుతున్నాయని, మానవాళి మనుగడ కూడా ప్రశ్నార్థకం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దెబ్బతిన్న పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత నేటి విద్యార్థులపై ఉందన్నారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని సుందరంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకాన్ని విద్యార్థులు ఉద్యమంలా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనురాధ,సర్పంచ్ కస్తూరి,పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యాన నర్సరీలను బలోపేతం చేస్తాం

**-ఐటిడిఏ పీవో మంద మకరందు**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 19 :** ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని ఉద్యాన నర్సరీలను బలోపేతం చేసి రైతులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని ఐటీడీఏ పీవో  మంద మకరందు తెలిపారు. శుక్రవారం ఐటిడిఏ అధికారులతో కలిసి మంచిర్యాల జిల్లా భీమారంలోని ఉద్యాన నర్సరీని ఆయన సందర్శించారు. నర్సరీలో పెంచుతున్న వివిధ రకాల మొక్కల గురించి సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలు,అవసరమైన వసతులు కల్పించాలని ప్రాజెక్ట్ అధికారిని అక్కడి అధికారులు కోరారు. అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రైతులకు ఉపయోగపడే అన్ని రకాల పంటలపై అవగాహన కార్యక్రమాలు,శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ,ఉద్యాన, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని రైతులకు అన్ని రకాలుగా ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని పీవో మకరందు కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి నర్సయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి రమాదేవి,ఉద్యాన అధికారి సందీప్ కుమార్,టెక్నికల్ అసిస్టెంట్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**వేమనపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల తనిఖీ**

జిల్లాలోని వేమనపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ఐ టి డి ఏ పి ఓ మంద మకరందం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులు ఆరోగ్యం పై నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా వివరించాలని ఆదేశించారు. విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఉన్న బోధనశాలను పరిశీలించి పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని కోరారు. పాఠశాల ప్రాంగణంలో ఆకుకూర సాగు చేసి విద్యార్థులకు తాజా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీటి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు . పాఠశాలలో నిర్వహిస్తున్న రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీదేవి, అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ సురేష్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మైనార్టీ నాయకుడి ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 19 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ గౌస్ బాయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత,లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి టపాకలు కాల్చి వేడుకలు జరుపుకున్నారు. మైనార్టీ నాయకులు గౌస్‌బాయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ టి.మల్లేష్,జడ్పిటిసి బూట్ల వెంకటలక్ష్మి,దుర్గం సోని,చుంచు వెంకట లక్ష్మి,యూత్ కాంగ్రెస్ నాయకులు సాయికిరణ్,బండి లక్ష్మణ్,సత్య శివ,ఫ్రూట్స్ యూనియన్ నాయకులు గోపి, పెద్ది శ్రీను, యాకూబ్,మీర్జా మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# అడ ప్రాజెక్టును సందర్శించిన బెల్లంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,జూన్ 19 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అడ (జలాశయం) ప్రాజెక్టును శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలు దావ స్వాతి రమేష్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ తో పాటు పలువురు కౌన్సిలర్లు సందర్శించారు. అక్కడి మిషన్ భగీరథ అధికారులను కలిసి బెల్లంపల్లి పట్టణంలో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడి సమస్యను వివరించారు. బెల్లంపల్లి పట్టణానికి ప్రాజెక్టు నుండి ప్రతిరోజు నీటి సరఫరా జరగాల్సి ఉన్నప్పటికీ పది రోజులకు ఒకసారి మాత్రమే నీటిని సరఫరా చేస్తుండడంతో ప్రజలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. బెల్లంపల్లి పట్టణంలో నీటి ఎద్దడి సమస్య తీరాలంటే ప్రతి రోజు 6 ఎం. ఎల్. డి నీటిని సరఫరా చేయాలని అధికారులను కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఆసిఫాబాద్ మిషన్ భగీరథ అధికారులు 4నుండి 5ఎం.ఎల్.డిలకు తగ్గకుండా బెల్లంపల్లి పట్టణానికి నీటినిసరఫరా చేసేందుకు హామీ ఇచ్చారన్నారు.

# టిజి ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం శిలాఫలకంపై తమపేర్లు రాయండి

**-బస్టాండుకు జాగ విరాళంగా ఇచ్చిన దాతల వినతి పత్రం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 19 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని టిజిఆర్‌టిసి ప్రయాణ ప్రాంగణం సుమారు మూడు దశాబ్దాల క్రితం  గత ప్రభుత్వం నిర్మించింది. బస్టాండుకు సరిపడే భూమిని విరాళంగా నేవూరి పోచయ్య గారి నారాయణ రెడ్డి, నేవూరి పోచయ్య గారి బాలకృష్టారెడ్డి,నేవూరి సర్వయ్య గారి సర్వారెడ్డి, దుబ్బ ఎల్లారెడ్డి కలిసి విరాళంగా ఇచ్చారు. ఇప్పటివరకు బస్టాండ్ పై భూదానకర్తల పేర్లను శిలాఫలకంపై  ఏర్పాటు చేయలేదని వెంటనే శిలాఫలకంపై వారి పేర్లను ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ ఎలగందుల నర్సింలుకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నేవూరి వెంకట నరసింహారెడ్డి,దుబ్బారెడ్డి,నవజీవన్ రెడ్డి, పృథ్వీ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మహిళలు చిన్నారుల రక్షణకు భరోసా కేంద్రం అండ

**-జిల్లా ఎస్పీ జానకి షర్మిల**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 19 :** మహిళలు, చిన్నారులపై జరిగే లైంగిక వేధింపులు, అత్యాచారాలు, పోక్సో కేసుల బాధితులకు సమగ్ర సహాయం అందించేందుకు భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎస్పీ.జానకి షర్మిల తెలిపారు. బాధితులకు వైద్య, న్యాయ, మానసిక, పునరావాస మరియు ఆర్థిక సహాయాన్ని ఒకే వేదికపై అందించే విధంగా భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.భరోసా కేంద్రం ద్వారా బాధితులకు మెడికో-లీగల్ పరీక్షలు, కౌన్సిలింగ్,న్యాయ సహాయం, తాత్కాలిక ఆశ్రయం,పునరావాస సేవలు అందించబడతాయని తెలిపారు.అలాగే పోక్సో మరియు అత్యాచార కేసుల బాధితులకు ప్రభుత్వం కల్పించే పరిహారం అందించేందుకు జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా న్యాయ సేవా సంస్థ,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయం తో చర్యలు చేపడతారని వివరించారు. కేసుల దర్యాప్తులో దర్యాప్తు అధికారులు బాధితుల హక్కులను పరిరక్షిస్తూ, చట్ట ప్రకారం నిర్దేశించిన గడువుల్లో దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయాలని సూచించారు. బాధితులకు పరిహారం, న్యాయ సహాయం, పునరావాసం వంటి సేవలు అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లా విద్యాశాఖ,మహిళా సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు, మున్సిపల్ పరిధిలోని మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్,జిల్లా బాలల పరిరక్షణ యూనిట్,బాలల సంక్షేమ కమిటీ, జువెనైల్ జస్టిస్ బోర్డు,సఖీ కేంద్రం తదితర సంస్థలు మహిళలు,చిన్నారుల రక్షణ మరియు పునరావాస కార్యక్రమాల్లో భాగస్వాములవుతు న్నాయని తెలిపారు.మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో బాధితులు లేదా వారి కుటుంబ సభ్యులు భయపడకుండా పోలీసులను, భరోసా కేంద్రాలను లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ.జానకి షర్మిల సూచించారు.ఈ సమావేశంలో ఎస్పీ జానకి శర్మిల, డీసీఐఆర్బీ ఎస్ఐ సంజీవ్,డీసీఐఆర్బీ సీఐ కిరణ్,డీఎస్పీ మురళి,సీడబ్ల్యూసీ సభ్యులు శ్రీలత,అనిల్ కుమార్, సైమన్, చైల్డ్‌లైన్ విభాగం కౌన్సిలర్ మరియు కోఆర్డినేటర్, ఎన్జీఓ ప్రతినిధులు, భరోసా కేంద్ర ఇన్‌చార్జ్ ఎస్ఐ నరసయ్య, భరోసా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల శాఖలో ప్రమోషన్ ఇవ్వండి

**-ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**



**చురకలు విలేఖరి,కరీంనగర్,జూన్, 19 :** వాణిజ్య పన్నుల శాఖలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు డిపిసి నిర్వహించి ఏసిటిఓ ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.వాణిజ్య పన్నుల శాఖలో కొన్ని సంవత్సరాలుగా సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ ఇంకెప్పుడు ప్రమోషన్లు ఏసిటిఓ ఇంకెప్పుడు ఇస్తారని ఎదురుచూస్తున్నారు ఉద్యోగులు కనుక అన్ని డివిజన్లలో సీనియర్ అసిస్టెంట్లు నుండి ఏసిటిఓ సీనియార్టీకి సంబంధించిన అన్ని రకాల రోస్టర్ పాయింట్ ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ మరియు ఎస్సీ ఎస్టీ రోస్టర్ ఫైల్స్ అన్ని రకాల ఫైల్లను తయారుచేసి వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ కార్యాలయానికి పంపించడం జరిగింది కానీ ఇంకా ఇప్పటివరకు సీనియర్ అసిస్టెంట్లకు ఏ సిటిఓ ప్రమోషన్లు ఇంకెప్పుడు ఇస్తారని వాణిజ్య పన్నుల శాఖ సీనియర్ అసిస్టెంట్ ఎదురుచూస్తున్నారు కావున వెంటనే వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు ఏ సి టి ఓ ప్రమోషన్లు ఇవ్వాలని తెలంగాణ వాణిజ్య పన్నులశాఖ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సంఘం పక్షాన రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది కావున వాణిజ్య పన్నుల శాఖలో దాదాపు డియర్ ఎసిటిఓ పోస్టులు ఖాళీగా ఉన్న దానిలో కూడా ప్రమోట్ సీనియర్ అసిస్టెంట్లకు ఏ సి టి ఓ ప్రమోషన్లు ఇవ్వాలని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు కు వాణిజ్య పనులశాఖ అడిషనల్ కమిషనర్ సెక్రటరీ గీతకు కూడా రిప్రజెంటేషన్ సంఘం పక్షాన అందించడం జరిగింది.కావున వాణిజ్య పన్నుల శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా 8 సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారిని కూడా ఇతర ప్రాంతాలకు బదిలీలు చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు ఫుల్ అడిషనల్ ఇన్చార్జ్ వాణిజ్య పనుల శాఖ కమిషనర్ పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు ఎన్నో రకాల సమస్య లు పరిష్కరించటంలో ఎంతో కృషి చేశారు కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న అలాంటి సమస్యల ను అన్నిటిని పరిష్కరించటంలో ఎంతో కృషి చేస్తున్నారు ఎవరు కూడా చేయనటు వంటి పనులు వాణిజ్య పన్నుల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఎంతో కృషి చేశారని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు వాణిజ్య పన్నుల కమిషనర్గా పదవి బాధ్యతలు చేపట్టిన అప్పటినుండి ఇప్పటివరకు ఎం రఘునందన్ రావు ప్రభుత్వ ఖజానాకు రెవిన్యూ రావడం కోసం ఎంతో కృషి చేస్తున్నారు మరియు వాణిజ్య పన్నుల శాఖలో పని చేస్తున్నా అధికారులకు సలహాలు ఇస్తూ సమావేశాలు నిర్వహిస్తూ ప్రతిసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రెవిన్యూ తేవటంలో ఎంతో కృషిచేస్తున్నాం.ఎం రఘునందన్ రావుకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటినుండి ఇప్పటివరకు వాణిజ్య పన్నుల శాఖలో ఎన్నో సమస్యలు ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లు మరియు ఇలాంటి ఎన్నో సమస్యలు పెండింగ్లో ఉండే పదవి బాధ్యతలు చేపట్టిన కొన్ని నెలలలో అన్ని రకాల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ ఖజానాకు రెవిన్యూ రావటంలో మరియు ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించిన ఫైళ్లను కదిలించి ఎంతోమంది ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చిన ఘనత ఎం రఘునందన్ రావు కే పేరు దక్కిందని ముజాహిద్హుస్సేన్ అన్నారు ఇలాంటి అధికారి మా శాఖలో ఉండటం మా శాఖ ఉద్యోగుల అదృష్టమని ముజాహిద్ హుస్సేన్ అన్నారు.

# పోతిరెడ్డిపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 19 :**

ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి బోనాలు ఘనంగా నిర్వహించారు, శుక్రవారం ఉదయం 8:30 గంటలకు పుట్టకు ధనిపోయుట 12:30 గంటలకు పోచమ్మ తల్లి కి బోనాలు



కార్యక్రమాన్ని కన్నుల పండుగ గా నిర్వహించారు, ముదిరాజు సంఘానికి చెందిన మహిళలు ఇంటికో బోనమెత్తి పెద్దమ్మ గుడి వరకు ప్రధాన వీధుల గుండా పోతరాజుల విన్యాసాలతో శివసత్తుల పూణకాలతో నృత్యాలు చేస్తూ బారీగా ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు కనకట్ల మహేందర్ తిరుపతి బోయిని బాబు కనకట్ల శ్రీనివాస్ జెల్లా కిషోర్ కనకట్ల వెంకటయ్య కుల పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 19 :** కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్గాంధీ జన్మదిన వేడుకలను పట్టణంలోని మోతె రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు గాజెంగి నందయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశంలో సుస్థిరమైన ప్రజా పాలన అందించగల ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని మత చాందస వాదులు మతాల పేరు చెప్పి గెలిచే ప్రయత్నం చేసిన బడుగు బలహీనవర్గాల సంక్షేమం పట్ల ఆలోచన గలిగిన రాహుల్ గాంధీ దేశంలోనే అత్యున్నతమైన నాయకుడిగా పేరుపొందిరని అన్నారు. దేశ ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు మరింత బలంగా, అభివృద్ధి దిశగా సాగాలంటే రాహుల్ గాంధీ వంటి నాయకత్వం అవసరమని అన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే దూరదృష్టి, ప్రజల పట్ల అంకితభావం కలిగిన నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, నాయకులు కొత్త మోహన్, దుమాల రాజ్ కుమార్, మీర్ ఖాజీం అలీ,ముకేష్ ఖన్నా పాల్గొన్నారు.

## 7కిలోల కణితిని తొలగించిన వైద్యులు



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 19 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీకర ఆస్పత్రిలో డా.శ్రీకాంత్, డా.నాగరాణిలు అరుదైన శస్త్రచికిత్స చేసి ఓ మహిళ కడుపు నుండి 7కిలోల కణితిని తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి పట్టణానికి చెందిన ఓ మహిళ తీవ్రమైన కడుపునొప్పితో ఆస్పత్రిలో చేరగా, వైద్య పరీక్షలు నిర్వహించి ఆమె కడుపులో కణితి ఉన్నట్లు నిర్ధారించినట్లు తెలిపారు. శుక్రవారం ఆమెకు శస్త్రచికిత్స నిర్వహించి కణితిని తొలగించామని వివరించారు.

## అంగన్వాడీ సేవలపై తల్లితండ్రులకు అవగాహనా



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 19 :** తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడీ సేవలను దృష్టిలో ఉంచుకొని చిన్నరులను అంగన్వాడీ కేంద్రలకు పంపించాలని సూపర్వైజర్ హేమలత అన్నారు.శుక్రవారం మండలంలోని ఆత్మకూర్ అంగన్వాడీ అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రలా ఆధ్వర్యంలో సూపర్వైజర్ హేమలత సమక్షంలో ప్లాకార్డ్ ప్రదర్శన చేస్తూ రెండున్నర సంవత్సరాల పిల్లల ఇంటింటికి గృహ సందర్శన చేసి అంగన్వాడీ సేవలను గురుంచి వివరిస్తూ ప్రీ స్కూల్ పిల్లలని అంగన్వాడికి పంపాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ అవగాహనా కార్యక్రమంలో భాగంగా కొత్తగా అంగన్వాడికి వచ్చే పిల్లల పేర్లను నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల రాజారాం,ఉప సర్పంచ్ కసాడి తిరుపతి, విడిసి చైర్ పర్సన్ సంపత్ , సెక్రటరీ మహేష్ అంగన్వాడీ టీచర్స్ రాజేశ్వరి,శ్రీదేవి, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ భవేశ్ మిశ్రా

## -దిలవార్‌పూర్ కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 19 :** ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలను మెరుగ్గా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.శుక్రవారం దిలవార్‌పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న వసతులు, సౌకర్యాలను పరిశీలించి, పాఠశాల హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సంఖ్యకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. పలు సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగి వారి విద్యా నైపుణ్యాలను పరీక్షించారు. పుస్తక జ్ఞానంతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని,ప్రతి విషయాన్ని శ్రద్ధగా నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.వసతి గృహంలోని స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, నిల్వ ఉంచిన కూరగాయలు, వంట సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. సరుకులు వచ్చిన వెంటనే వాటి నాణ్యతను పరిశీలించి, నాణ్యమైన సరుకులను మాత్రమే వినియోగించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే ప్రతిరోజూ రుచికరమైన, పోషకాహార భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు.తనిఖీలో భాగంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం రుచి, నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, మండల ప్రత్యేక అధికారి (డిఆర్‌ఓ) రాథోడ్ రమేష్, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్లకు నూతన పరికరాలను అందజేసిన ఎస్పీ



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 19 :** జిల్లా పోలీసు శాఖను మరింత సాంకేతికంగా బలోపేతం చేయడం, ప్రజలకు వేగవంతమైన,సమర్థవంతమైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో ఈరోజు నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లకు నూతన సాంకేతిక పరికరాలను జిల్లా ఎస్పీ.జానకి షర్మిల అందజేశారు.ఈ సందర్భంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్లకు బార్‌కోడ్ స్కానర్లు, లేబుల్ ప్రింటర్లు,సింగిల్ డిజిట్ స్కానర్లు,ఫింగర్ ప్రింట్ బ్యూరో సిస్టమ్స్, ఫింగర్ ప్రింట్ స్కానర్లు, ప్రింటర్లను పంపిణీ చేశారు.ప్రస్తుతం పోలీస్ స్టేషన్లలో కేసుల సంఖ్య పెరగడం, కంప్యూటర్లు,ట్యాబ్‌ల సాంకేతిక సమస్యల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు ఈ పరికరాలు ఉపయోగపడనున్నాయి. ముఖ్యంగా కోర్టు కేసుల వివరాలను వేగవంతంగా నమోదు చేయడం,కోర్టు డ్యూటీ అధికారులు, కోర్టు సమన్వయ అధికారులు,ప్రాసిక్యూషన్ అధికారులకు అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందించడం ద్వారా న్యాయ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీటి సహకారం అందనుంది.వ్యక్తుల గుర్తింపును ధృవీకరించడం,నేర చరిత్రను గుర్తించడం, అనుమానితుల వివరాలను తక్షణమే సేకరించడం మరియు పెండింగ్ కేసుల ఛేదనలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. పోర్టబుల్ బయోమెట్రిక్ పరికరాలైన ఇవి వ్యక్తుల గుర్తింపును క్షణాల్లో ధృవీకరించడంతో పాటు కేంద్రీకృత డేటాబేస్‌లతో సరిపోల్చి నేర చరిత్రను తెలుసు కోవడానికి ఉపయోగపడతాయి. ముద్రించిన బార్‌కోడ్‌లను డిజిటల్ సమాచారంగా మార్చి రికార్డుల నిర్వహణ,సాక్ష్యాల ట్రాకింగ్ మరియు ఇతర పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేస్తాయి.కేసు ఫైళ్లు, సాక్ష్యాధారాలు మరియు ఇతర రికార్డులను ఖచ్చితంగా గుర్తించి నిర్వహించడంలో కీలకంగా ఉపయోగపడతాయి. తెలంగాణ పోలీస్ శాఖలో సాక్ష్యాల భద్రత,రికార్డుల నిర్వహణలో ఇవి ముఖ్యమైన సాధనాలుగా పని చేయనున్నాయి.జిల్లా పోలీస్ శాఖను మరింత సాంకేతికంగా బలోపేతం చేసి,ప్రజలకు వేగవంతమైన మరియు నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ పరికరాలను అందజేసినట్లు ఎస్పీ జానకి.షర్మిల తెలిపారు.ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి.షర్మిల తో పాటు ఏఓ యూనస్ అలీ, ఇన్స్పెక్టర్లు కృష్ణ, గోవర్ధన్ రెడ్డి,సమ్మయ్య, ఆర్.ఐ (అడ్మిన్) రామ్ నిరంజన్ రావ్ ,ఎస్సైలు జీ.లింబాద్రి , శ్రీకాంత్, రవీందర్ , గణేష్ , గోపి, శ్రావణి, హన్మండ్లు , డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైమరీ పాఠశాల్లో ఉచిత పుస్తకాల పంపిణీ



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జూన్ 19 :**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై ప్రతిఒక్కరు కృషి చేయాలని ప్రైవేట్ విద్యాసంస్థలకన్నా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వ విద్య ఎంతో గొప్ప అంటూ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రమీల అన్నారు. శుక్రవారం మండలంలోని ఆత్మకూర్ ప్రైమరీ పాఠశాలలో కొత్త సంవత్సర పాఠశాల పునః ప్రారంభం సందర్బంగా చిన్నారులతో అక్షరభాస్యం నిర్వహించారు.అనంతరం ప్రైమరీ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల రాజారాం,ఉపసర్పంచ్ తిరుపతి,హై స్కూల్ ప్రధానోపాధ్యా యులు మోహన్,కార్యదర్శి మహేష్, అంగన్వాడీ సూపర్వైజర్ హేమలత, విడిసి చైర్మన్ సంపత్,ఉపాధ్యయులు శిరీష,అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, రాజేశ్వరి,వార్డు సభ్యులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాన్ షాప్‌లను ఆకస్మికంగా తనిఖీ



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 19 :** వీణవంక మండల పరిధిలోనీ చల్లూరు గ్రామంలో పాఠశాలకు 100 మీటర్స్ లోబడి ఉన్నటువంటి పాన్ షాప్‌లను ఆకస్మికంగా వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తనిఖీ చేసి 6 కేజీల తాంబాకు ప్రొడక్టను పట్టుకొని సీజ్ చేసి పాన్‌షాప్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.ఎస్ఐ మాట్లాడుతూ ఈ తంబాకు ప్రోడక్ట్ ల వలన తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు గురి అవుతారని, వీటికి దూరంగా ఉండాలని అన్నారు. పాఠశాల ఆవరణలో ఎవరైనా తాంబాకు ప్రోడక్ట్ లను విక్రయించినట్లాతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధులకు అండగా టాస్కా



**చురకలు విలేకరి, జగిత్యాల,జూన్ 19 :** పిల్లల నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అండగా ఉంటున్నట్లు జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వివరించారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రపంచ వయోధికుల వేధింపుల నిరోధక అవగాహన పక్షోత్సవాల సందర్భంగా వృద్ధుల సంరక్షణ చట్టం – 2007,ప్రభుత్వం ఉద్యోగులతల్లి దండ్రుల పోషణ జవాబుదారీ చట్టం – 2026,చట్టాలపై వివిధ యువజన సంఘాలకు హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. తమ టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ఆధ్వర్యంలో రాష్ట్రములోని 33 జిల్లాల్లో చేస్తున్న సేవలను గుర్తు చేశారు. వృద్ధుల సంక్షేమానికి చట్టాలున్నా కొడుకులు, కోడళ్ళు, కూతుర్లు, అల్లుళ్ళు, వారసుల నుంచి పలువురు ఎదుర్కొంటున్న వేధింపుల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. అనేక సందర్భాల్లో భాధితుల పిల్లలకు కౌన్సిలింగ్ ఇస్తున్నాం. వినని పక్షం లోనే వృద్ధుల సంరక్షణ ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీ వో లకు ఫిర్యాదులతో కేసులు నమోదు చేయించి పరిష్కారం చూపుతున్నామన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర ఉపాధ్యక్షులు హన్మంత్ రెడ్డి, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు



## -కమీషనరేట్ వ్యాప్తంగా పాన్ షాపులపై పోలీసుల ఏకకాల తనిఖీలు

**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ ,జూన్ 19 :** మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలను అరి కట్టేందుకు కరీంనగర్ పోలీస్ కమిష నరేట్ ఆధ్వర్యంలో శుక్రవారం కమీషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు మరియు విద్యాసంస్థల పరిసరాల్లో ఉన్న పాన్‌షాపులను లక్ష్యంగా చేసుకుని పోలీసులు ఏకకాలం లో మెరుపు దాడులు చేపట్టారు.ఈ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 99 పాన్ షాపులను పరిశీలించగా, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా, సిగరెట్లు తదితర వస్తువులను విక్రయిస్తున్న వారిపై తనిఖీల సందర్భంగా పోలీసు స్టేషన్ల వారీగా,కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసులు,టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 13 కేసులు,త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కేసులు,కొత్తపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో 3 కేసులు, హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కేసులు, కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు, జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 4 కేసులు, వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 3 కేసులు నమోదు చేశారు. మొత్తం 99 పాన్ షాపులను తనిఖీ చేసి, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా, సిగరెట్లు విక్రయిస్తున్న వారిపై 52 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు.తనిఖీల సందర్భంగా నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం,ఐపీఎస్ మాట్లాడుతూ,యువతను మాదక ద్రవ్యాలు మరియు హానికరమైన పొగాకు ఉత్పత్తుల బారిన పడకుండా కాపాడేందుకు పోలీస్ శాఖ నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో నిషేధిత వస్తువుల విక్రయాన్ని ఎట్టి పరిస్థితు ల్లోనూ సహించబోమని హెచ్చరించారు .ఇలాంటి ప్రత్యేక తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని, నిషేధిత వస్తువుల విక్రయాలు, మాదకద్రవ్యాల రవాణా మరియు వినియోగంపై సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని సీపీ గౌష్ ఆలం కోరారు.